పేరు మాది.. పెత్తనం మీదా?

- మాజీ ఎమ్మెల్యే గండ్ర తెచ్చిన నిధులకు.. నేడు శంకుస్థాపనలు సిగ్గుచేటు
- ఎమ్మెల్యే తెచ్చిన నిధులు ఏమిటో ప్రజలకు చెప్పాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ హరీశ్‌రెడ్డి

కృష్ణకాలనీ, నవంబర్ 7 : మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు తెచ్చింది మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అయితే.. నేడు శంకుస్థాపనల పేరుతో వాటి మీద పెత్తనం చేసేది కాంగ్రెస్ పార్టీ నాయకులా? అని మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2018 నుంచి 2023 వరకు నాటి ఎమ్మెల్యే గండ్ర రూ.310 కోట్లతో మున్సిపాలిటీని అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీయూఎఫ్ఐడీసీ నిధులు మూడో విడుతకే ఆగిపోతే ఇక్కడ ఐదో విడుత వరకు తీసుకొచ్చిన మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత గండ్రదే అన్నారు. టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ. 90 కోట్లు తీసుకొచ్చి అందులో రూ.60 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తిచేశారన్నారు. మిగతా రూ.30 కోట్లతో పనులు ప్రారంభించగా ఎన్నికలు రావడంతో అంతారాయం కలిగిందన్నారు. కానీ, ప్రస్తుత ఎమ్మెల్యే పాత శిలాఫలకాలను పక్కకు పెట్టి, వాటి స్థానంలో తాను నిధులు తీసుకొచ్చినట్టు ప్రజలను నమ్మిస్తూ కొత్త శిలాఫలకాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆయన ఇప్పటి వరకు మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తేలేదన్నారు. రూ.10 కోట్లతో అంబేద్కర్ సెంటర్ నుంచి రాంనగర్ వరకు రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్‌తో నాలుగు లేన్ల రోడ్డు పనులను ప్రారంభిస్తే ఇప్పటి ఎమ్మెల్యే కనీసం దానిని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే జీఎస్ఆర్ ప్రభుత్వంతో మాట్లాడి మున్సిపాలిటీ అభివృద్ధికి కొత్త నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పట్టణంలో బీఆర్‌ఎస్ హయాంలో 950 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించినట్లు చెప్పారు. అందులో భాగంగా మొదటి దఫాలో 540 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా ఇచ్చామని, మిగతా 416 ఇండ్ల విషయంలో సెకండ్ ఫేజ్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేసి ఇళ్ల పట్టాలు అందజేశారన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ భూపాలపల్లికి వచ్చిన సందర్భంగా ఆయన చేతుల మీదుగా కొంత మందికి పట్టాలు కూడా ఇచ్చినట్లు వివరించారు. ఆ తర్వాత అదే రోజు ఎలక్షన్ కోడ్ రావడం వల్ల మిగతా లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వలేకపోయామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్నా ప్రస్తుత ఎమ్మెల్యే అర్హులకు అందించడంలో విఫలమయ్యారన్నారు. రీ సర్వే పేరుతో వార్డుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను తిప్పుతూ డబ్బులు ఇచ్చిన వారిని మాత్రమే ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. అర్హులను ఎంపిక చేసి ఇండ్లు కేటాయించాలన్నారు. లేకపోతే లబ్ధిదారులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, బీఆర్ఎస్ అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, కౌన్సిలర్లు, కొత్త హరిబాబు, దార పూలమ్మ, బానోత్ రజిత, మమత, మౌనిక, మురళీధర్, కో ఆప్షన్ సభ్యుడు ఐలయ్య, పార్టీ నాయకులు రాములు, శ్రీకాంత్ పటేల్, రాజేశ్, రాకేశ్, కోటి, మనోహర్ పాల్గొన్నారు.

పత్తి ఎగుమతులను కేంద్రం నిలిపివేయాలి

- కనీస మద్దతు ధర చెల్లించేందుకే కొనుగోలు కేంద్రాలు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మల్హర్ : ధాన్యం తూకం వేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, పక్కన కలెక్టర్ రాహుల్‌శర్మ

కాటారం/ మల్హర్, నవంబర్ 7 : కేంద్ర ప్రభుత్వం పత్తి ఎగుమతి చేయడం వల్ల ధర తగ్గి రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, దానిని నిలిపివేయాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం ఆయన కాటారంలో సీసీఐ ఆధ్వర్యంలో మీనాక్షి అగ్రో కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రం, మల్హర్ మండలంలోని కొండంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ప్రారంభించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర చెల్లించేందుకు సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్వింటాలుకు రూ.7521 తీసుకునే తరుణంలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సన్నరకం ధాన్యం కింద ఏ రకం ధాన్యంను పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. దొడ్డు రకం, సన్నరకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, క్షేత్ర స్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారెంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ అఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. రైస్ మిల్లులు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దన్నారు. సన్నరకం ధాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన జిల్లాకు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు విక్రయాలకు వచ్చేటప్పుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు పాసు బుక్ జిరాక్స్ కాపీలను వెంట తెచ్చుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి కేంద్రంలో అవసరమైన వేయింగ్, తేమ పరిశీలించే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నామన్నారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి బియ్యం అప్పగించిన వెంటనే బ్యాంకు గ్యారెంటీలు విడుదల చేస్తామని సమాచారం అందించామన్నారు. కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, డీఎఫ్‌వో శ్రీనాథ్, డీఎం కనకశేఖర్, డీసీవో వాలియానాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్లూర్ నాయక్, ఏఎంసీ కార్యదర్శి షరీఫ్, సీపీవో ఇలంగోన్, మిల్లర్లు సాగర్‌రెడ్డి, శివకుమార్, సాంబిరెడ్డి, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే రెడ్డిగాండ్ల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్‌రెడ్డిని మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే జీఎస్‌ఆర్ ఘనంగా సన్మానించారు. మండలకేంద్రంలో శ్రీపాద కాలనీ కమాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగాండ్ల సంఘం నాయకులు దేవేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జక్కిరెడ్డి, లచ్చిరెడ్డి, తిరుపతిరెడ్డి, రమేశ్‌రెడ్డి, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సమస్యలపై వినతుల వెల్లువ

కాటారం మండల పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు సమస్యలపై పలువురు వినతి పత్రాలు అందజేశారు. మండల కేంద్రంలో కళాశాల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ వినతిపత్రం అందజేశారు. మండలంలో దామెరకుంట సోషల్ వెల్ఫేర్ గురుకులానికి సొంత భవనం నిర్మించాలని, పదేండ్ల నుంచి మహాముత్తారం దొబ్బలపాడు మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరారు. మండల కేంద్రంలోనే హాస్టల్ నిర్మిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కిశోర్, ముత్తారం మండల అధ్యక్షుడు శ్రావణ్, తరుణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

విగ్రహ ఏర్పాటులో భాగస్వాములు కావాలి

బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం, నవంబర్ 7 : మండలకేంద్రంలోని వైజంక్షన్ వద్ద 35ఫీట్ల ఎత్తులో అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు కోరారు. గురువారం ఆయన నివాసం వద్ద పార్టీలకు అతీతంగా గ్రామస్తులు సమావేశమయ్యారు. హనుమాన్ జంక్షన్‌లో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠకు ఈ నెల 14న భూమి పూజ ఉందని, గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు భూమి పూజకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గ్రామస్తులు రఘు, సునిల్, మల్లారెడ్డి, శ్రీనివాస్, రామ్మూర్తి, సత్యం, లాలయ్య, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, రాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లెల మూర్తి అనారోగ్యంతో మృతి చెందగా లక్ష్మీనర్సింహారావు బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల మరణించిన అట్టెం నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలకేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉట్నూరి ఆశాలు కుటుంబాన్ని సైతం పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునిల్‌కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్‌బాబు, తాడూరి రఘు, తాటి కృష్ణ, ఎండీ ఖాజాపాషా, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, సప్పిడి రామ్‌నర్సయ్య, మాదరి రామయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, గండెపల్లి నర్సయ్య, కాకులమర్రి భాస్కర్‌రావు, ఖలీల్, ముస్తఫా, కొండాయి గ్రామ కమిటీ అధక్షుడు పాయం రాకేశ్, మందపల్లి సాగర్, పడదల మహేందర్, లక్ష్మణ్, నర్సింగరావు, నాగరాజు, రాంబాబు ఉన్నారు.

పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, నవంబర్ 7 : మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరగాపూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువాం ఆయన పలు వార్డుల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు, టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఫేజ్ – 5 కింద రూ.2.78 కోట్ల వ్యయంతో శంకుస్థాపనలు చేశారు. ముందుగా 22వ వార్డు లక్ష్మీనగర్‌లో రూ.25 లక్షలతో పాత గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, 1వ వార్డులో రూ.30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, రూ.80 లక్షలతో కాశీంపల్లి బ్రిడ్జి వద్ద రిటర్నింగ్ వాల్, కల్వర్టు పనులకు, రూ.143 లక్షలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ ఎమ్మెల్యేను కలిసి మాట్లాడుతూ సుభాష్ కాలనీ 17వ వార్డు పరిధిలో టెండరైన పనులు మొదలు పెట్టాలని, రామాలయం ముందు నుంచి భారత్ గ్యాస్ గోదాం వరకు ఉన్న పాత రోడ్డు అధ్వానంగా ఉందన్నారు. ఇది వరకే రోడ్డు విస్తరణకు మాజీ ఎమ్మెల్యే రూ.1.25 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. టెండర్ అయినందున పనులు త్వరగా మొదలు పెట్టించాలని కోరారు. కార్యక్రమంలో గుర్రాల రామస్వామి, రవీందర్ గౌడ్, కట్ట నరసింహచారి, గాజ రాములు, చుక్క బాలారాజుగౌడ్, రావుల పోశం, అనసూయ గణేశ్, వంగల మోహనాచారి, భూక్యా శ్రీరామ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కబడ్డీ అసోసియేషన్ నాయకులు

మొగుళ్లపల్లి : జిల్లా కబడ్డీ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే జీఎస్‌ఆర్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. కబడ్డీ క్రీడ, క్రీడాకారులను ప్రోత్సహించేలా సహకారం అందించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజు, సెక్రెటరీ పండుగ శ్రీనివాస్ యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జీఎస్సార్

మోడికుంట ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలి : సీపీఎం

మాట్లాడుతున్న బండారు రవికుమార్

వాజేడు, నవంబర్ 7 : మండలనికి గుండెకాయలాంటి సాగునీరు, తాగునీరు అందించే మోడికుంట ప్రాజెక్టు నిర్మాణ పనులను సత్వరమే చేపట్టి పూర్తిచేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో గురువారం జరిగిన పార్టీ 9వ మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీనియర్ నాయకురాలు తుమ్మ దేవేంద్ర పార్టీ జెండాను ఆవిష్కరించి అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బండారు రవికుమార్ మాట్లాడుతూ మోడికుంట ప్రాజెక్టు నిర్మాణం సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందన్నారు. అప్పట్లో సీపీఎం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య ఈ ప్రాజెక్టు విశిష్టతను తెలిపారని గుర్తు చేశారు. అప్పటి నుంచిఇప్పటి వరకు సీపీఎం పార్టీ ప్రాజెక్టు నిర్మాణం కోసం పోరాటం చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని అన్నారు. సీపీఎం నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, బీరెడ్డి సాంబశివ, ఎండీ దావుద్, కొప్పుల రఘుపతి రావు, జెజ్జరి దామోదర్, బచ్చల కృష్ణబాబు, సౌమ్య, గుగ్గిళ్ల దేవయ్య, కారం నాగేశ్వరరావు, భూలక్ష్మి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

మేడారం అడవుల్లో సినిమా షూటింగ్


షూటింగ్‌లో పాల్గొంటున్న జూనియర్ ఆర్టిస్టులు

తాడ్వాయి, నవంబర్ 7 : మండలంలోని మేడారం అడవుల్లో బుధవారం రాత్రి తమ్ముడు అనే సినిమా షూటింగ్ చేశారు. తాడ్వాయి మేడారం రహదారిలోని సారలమ్మ గుడి సమీప అడవితోపాటు సుడిగాలితో ధ్వంసమైన అటవీ ప్రాంతంలో చిత్ర యూనిట్ సభ్యులు సుమారు 200మంది జూనియర్ ఆర్టిస్టులతో రాత్రి 7 గంటల నుంచి షూటింగ్ నిర్వహించారు. రాత్రి 12 గంటల సమయంలో హీరో, హీరోయిన్‌లు నితిన్, సప్తమి గౌడలపై షూటింగ్ లొకేషన్‌కు రాగా డైరెక్టర్ శ్రీరామ్ వేణు వారిపై ముఖ్య సన్నివేశాలను చిత్రీకరించారు. షూటింగ్ సమయంలో అడవికి నష్టం వాటిల్లకుండా ఇన్‌చార్జి రేంజ్ అధికారి నరేందర్‌తోపాటు సిబ్బంది షూటింగ్ పూర్తి అయ్యే వరకు అక్కడే ఉన్నారు. తాడ్వాయి, మేడారం పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు.

‘ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి’

కాటారం, నవంబర్ 7 : ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ఎమ్మెస్పీ జాతీయ నేత మంద కుమార్, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక జీఎల్ ఫంక్షన్ హాలులో మండల నిర్మాణ సదస్సు మంథని చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకవచ్చిన తర్వాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు దయాకర్, వేల్పుల సూరన్న, అంబాల చంద్రమౌళి, బొల్లి బాపు, గాజుల భిక్షపతి, నోముల శ్రీనివాస్, రాజేందర్, తిరుపతి, నరేష్, మంథని శ్రీధర్, గద్దల మహేశ్, చిట్యాల సమ్మయ్య, కోటపర్తి శ్రీనివాస్, మల్లేశ్ పాల్గొన్నారు.

టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మహాముత్తారం, నవంబర్ 7 : మండలంలోని దొబ్బలపాడ్ తెలంగాణ మోడల్ స్కూల్ పనిచేయుటకు పీజీటీ ఇంగ్లిష్, పీజీటీ జువాలజీ పోస్టులకకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ భూక్యా రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి అయిన అభ్యర్థులు 8న ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో డెమోకు రావాలన్నారు. వేతనం రూ.18,200 ఉంటుందని పేర్కొన్నారు.

ఇండ్ల గుర్తింపు తర్వాతే సమగ్ర కుటుంబ సర్వే

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

కొయ్యూరులో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

మల్హర్, నవంబర్ 7 : ఇండ్ల గుర్తింపు తర్వాతే సమగ్ర కుటుంబ సర్వే ఉంటుందని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మండలంలోని కొయ్యూరు లో గురువారం కటకం శ్రీనివాస్ ఇంటిలో చేస్తున్న సర్వే ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే జిల్లాలో బుధవారం ప్రారంభమైందని, ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారని, ప్రజలు సహకరించాలన్నారు. ఎన్యుమరేటర్లు ఇళ్లు గుర్తింపు ప్రక్రియ చేపట్టి సర్వే స్టిక్కరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 241 జీపీలు, ఒక మున్సిపాలిటీ పరిధిలోని ఇం డ్లను ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. సర్వే అనంతరం డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన కంప్యూటర్లు అందుబాటులో ఉంచుకోవడంతోపాటు ఆపరేటర్లను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, సూపర్‌వైజర్ కమల, ఎన్యుమరేటర్ శాంతిలత పాల్గొన్నారు.

హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పరిశీలన

కాటారం/ గణపురం/మహదేవపూర్ : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణనలో భాగంగా తొలుత చేపడుతున్న హౌస్ లిస్టింగ్‌ను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. మండలంలోని ధన్వాడ గ్రామంలో గురువారం జరుగుతున్న హౌస్ లిస్టింగ్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో మం డల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీడీవో బాబు, ఎంపీవో వీరస్వామి, కార్యదర్శులు షగీర్‌ఖాన్, ఉమాదేవి, రాజశేఖ ర్ పాల్గొన్నారు. గణపురం మండలకేంద్రంలో సర్వేను తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భా స్కర్ పరిశీలించారు. వారివెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ ఉన్నా రు. మహదేవపూర్ మండలంలో సర్వే జరుగుతున్న తీరును మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య, ఎంపీ వో ప్రసాద్ పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఏపీఎం రవీందర్, జీపీ కార్యదర్శులు రమేశ్, కల్పన, దామోదర్‌రెడ్డి, అంజలిరెడ్డి, మహేశ్, సృజన్, సతీశ్ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి

మహాముత్తారం, నవంబర్ 7: పురుగుల మందు తాగి ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని స్తంభంపల్లి పీకే గ్రామ తాజా మాజీ సర్పంచ్ మడిపల్లి సాంబ దుర్గయ్య కుమారుడు వినయ్ (23) హనుమకొండలోని ఓ బట్టల షాపులో పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం ఇంటికి వచ్చి ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మధ్యాహ్నం చనిపోయాడు

18-20 ఆర్‌పీఎమ్‌లు నిర్వహించాలి

హార్వెస్టర్ యజమానులతో కలెక్టర్ టీఎస్ దివాకర

మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

ములుగురూరల్, నవంబర్ 7 : ప్రతీ హార్వెస్టర్ వరి కోత సమయంలో 18–20 ఆర్‌పీఎమ్ నిర్వహించాలని కలెక్టర్ టీఎస్ దివాకర సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2024–25 వానకాలం పంట కోతలో పాల్గొన్న హార్వెస్టర్ యజమానులతో కలెక్టర్ జిల్లా ఎస్పీ డాక్టర్ పీ శబరీష్, అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీలతో కలిసి సమావేశం నిర్వహించారు. 18–20 ఆర్‌పీఎమ్ ఉండటం ద్వారా మంచి వరి వస్తుందని, తాలు, పండని ధాన్యం కూడా తొలగించబడుతుందని తెలిపారు. హార్వెస్టర్ ఈ విధానాన్ని అనుసరిస్తే రైతులు వడ్ల నాణ్యత కోసం మళ్లీ శుభ్రం చేయాల్సిన అవసరం ఉండదని, దీంతో పాటు రైతులకు ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. అన్ని మండల వ్యవసాయ అధికారులు హార్వెస్టర్ యజమానులతో మండ ల స్థాయిలో సమావేశాలు నిర్వహించి స్పష్టమైన సూచనలు ఇవ్వాలని తహసీల్దార్లను ఆదేశించారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియతో పాటు ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ పనివిధానంపై, గన్నీ సంచుల, టార్పాలిన్ కవర్లపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియ ఎ క్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఉం డాలని, రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను కూడా రైతులకు ప్రతీ రోజు అధికారులు తెలియజేయాలని అన్నారు. సమావేశంలో ఆర్డీవో ఎన్ వెంకటేశ్, డీసీఎస్‌వో షాఫైజల్ హుస్సేని, డీఎండీసీఎస్‌వో రాంపతి, జిల్లా సహకార అధికారి సర్దార్‌సింగ్, గిరిజన సహకార కార్పొరేషన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారితోపాటు తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, హార్వెస్టర్ యజమానులు పాల్గొన్నారు.

అర్హులను ఓటరుగా నమోదు చేసుకోవాలి

2025 జనవరి 1 నాటికి 18యేళ్లు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ టీఎస్ దివాకర గు రువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9, 10తేదీల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీఎల్‌వోలు పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద ఉదయం 10గంటల నుంచి విధుల్లో ఉం డాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే ట్రాన్స్‌జెండర్, దివ్యాంగులు ఓటర్లుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు, జర్నలిస్టులు, జ్యుడిషరీ, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన వ్యక్తుల వివరాలను ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్‌వో, సూపర్‌వైజర్లు పరిశీలించి ధ్రువీకరించి ధృవీకరణను సమర్పించాలని ఆదేశించారు. ఈఆర్‌వోలు కనీసం 10పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని తెలిపారు.

విలువలతో కూడిన వైద్యం అందించాలి

ప్రభుత్వ దవాఖానలకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది విలువలతో కూడిన వైద్య సేవలను అందించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్‌రావు అధ్యక్షతన వైద్య సిబ్బందితో నిర్వహించి సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలను మెరుగుపర్చుకోవాలని అన్నారు. అత్యవసరమైన పరికరాలను పీహెచ్‌సీ పరిధిలో కొనుగోలు చేస్తే నిధుల మంజూరీకి కృషి చేస్తానని అన్నారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారు టెలిమానస్ ఫోన్ కాల్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్‌కుమార్, ప్రోగ్రామ్ వైద్యాధికారులు పవన్‌కుమార్, శ్రీకాంత్, రణధీర్, భవ్యశ్రీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షకు ఏర్పాట్లు చేయాలి

అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 7 : జిల్లాలో నిర్వహించనున్న గ్రూప్–3 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణపై ఆమె గురువారం ఐడీవోసీ కార్యాలయంలో చీఫ్ సూపరింటెండెంట్స్‌తో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 17, 18తేదీల్లో పరీక్ష ఉన్నందున అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సమావేశంలో పర్యవేక్షణ కో–ఆర్డినేటర్ వెంకన్న, అదనపు కో– ఆర్డినేటర్ అనిల్‌కుమార్, కలెక్టరేట్ ఏవో ఖాజా మోహినుద్దీన్ పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన

కాటారం, నవంబర్ 7 : మండలకేంద్రంలో నిర్మించనున్న ఐటీఐ కళాశాలకు సంబంధించి నిర్మాణ స్థలాన్ని గురువారం రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ ప్రణాళికలు, మౌలిక సదుపాయాలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. వారివెంట కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ నాగరాజు ఉన్నారు.

బుగులోని జాతర పనుల పరిశీలన

రేగొండ, నవంబర్ 7 : బుగులోని వేంకటేశ్వరస్వామి జాతర పనులను డీపీవో నారాయణరావు గురువారం పరిశీలించారు. ఈనెల 14 నుంచి 18 వరకు జాతర ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులకు చేస్తున్న ఏర్పాట్లను ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మలతో కలిసి డీపీవో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు మంచినీటి ఏర్పాటుతో పాటు జాతరలో పారిశుధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే వివిధ శాఖల అధికారులు కూడా అందుబాటులో ఉండి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వారివెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్వేత, ఏఈ సౌజన్య, ఎంపీవో రాంప్రసాద్, తహసీల్దార్ శ్వేతారావు, జాతర చైర్మన్ రొంటల చేరాలు, నిమ్మల విజేందర్, గంగుల రమణారెడ్డి ఉన్నారు.

పర్యవేక్షణ లేక నాసిరకంగా పనులు

ములుగురూరల్, నవంబర్ 7 : కాసిందేవిపేట నుంచి అంకన్నగూడెం వరకు చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో ఆర్‌అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంగా పనులు కొనసాగుతున్నాయని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గఫూర్ పాషా ఆరోపించారు. గురువారం ఆయన రోడ్డు పనులను సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. పనులు చేపట్టి 20 రోజులు అవుతున్నా ఒక్క రోజు కూడా వాటర్ క్యూరిం గ్ చేయకపోవడంతోపాటు సరైన రీతిలో రోలింగ్ కూడా చేయడం లేదని అన్నారు. రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలని, లేదంటే సీపీఎం పార్టీ తరపున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు గుండెబోయిన రవిగౌడ్, జన్ను దేవేందర్, శోభన్, నారాయణ, సర్వేశం, రమేశ్, ముత్తారావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే వివేక్ మాటలు వెనక్కి తీసుకోవాలి

మహదేవపూర్, నవంబర్ 7 : చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ తన మాటలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని తెలంగాణ నేతకాని కుల హక్కుల పరిరక్షణ సంఘం మండల అధ్యక్షుడు గోగుల నాగేందర్ అన్నారు. కులగణలో భాగంగా ఆయన మాల నేతకాని అనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నేతకాని సమాజానికి రాజకీయంగా అవకాశాలు లేకుండా చేస్తున్నారన్నారు. మాల వేరు, నేతకాని వేరు అని పెద్దపల్లి పార్లమెంట్‌లో ఉన్న నేతకాని కులస్తులను ఓట్ల కోసం వాడుకొని రాజకీయంగా ఎదిగి తమ జాతిని అవమానించేలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ఆయన క్షమాపణ చెప్పాలని నాగేందర్ డిమాండ్ చేశారు.

అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తున్న జేసీబీ సీజ్

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 7 : మండల పరిధిలోని అంకన్నగూడెం గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తున్న జేసీబీని గురువారం సీజ్ చేసినట్లు తహసీల్దార్ లక్ష్మీరాజయ్య తెలిపారు. అంకన్నగూడెం శివారులోని ప్రభుత్వ భూమిలో జేసీబీతో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి వెళ్లి దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తున్న జేసీబీని సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. వాల్టా చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది మల్లయ్య పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

వాజేడు, నవంబర్ 7 : శ్రీరాంనగర్ గ్రామంలోని పెద్దగొల్లగూడెం ఆశ్రమ బాలికల వసతి గృహంలో గురువారం కఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారి నవీన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలు నెలసరిలో సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారంపై సూచనలు చేశారు. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కేశవరావు, కఫెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్లు గొంది హనుమంతు, రమేశ్, యానిమేటర్స్ పోడెం స్వరూప, చిచ్చాడి రమాదేవి, భాస్కర్, కిసరి ప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక

ములుగురూరల్, నవంబర్ 7 : రాష్ట్ర స్థాయి ఖో–ఖో పోటీలకు జంగాలపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినులు అజ్మీరా రిషిక, గుగులోత్ శివాణి ఎంపికైనట్లు హెచ్ఎం, ఎంఈవో సామల శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన పాఠశాల ఆవరణలో విద్యార్థినులను అభినందించారు. నేటి నుంచి మూడు రోజుల పాటు ఖమ్మం జిల్లా కల్లూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో విద్యార్థులు పాల్గొనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు గుండెబోయిన మల్లయ్య, ఉపాధ్యాయులు రవీందర్, రమేశ్, వీరభద్రయ్య, కృష్ణమూర్తి, అరుణకుమారి, పద్మ పాల్గొన్నారు.

గొల్లగుడి నిందితుల అరెస్టు

వెంకటాపూర్, నవంబర్ 7 : మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ముందు గల గొల్లగుడిని ధ్వంసం చేసిన వారిలో నలుగురిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై జక్కుల సతీశ్ తెలిపారు. గత సెప్టెంబర్ నెలలో గొల్లగుడి పై కప్పును ధ్వంసం చేయగా కేంద్ర పురావస్తుశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. బయ్యారం గ్రామానికి చెందిన నలుగురిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని వెల్లడించారు.

ఇసుక లారీ ఢీకొని ఒకరి మృతి

మంగపేట, నవంబర్ 7 : ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన గౌరారం వాగు బ్రిడ్జి సమీపంలోని ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. కన్నాయిగూడెం మండలం కాంతనపల్లికి చెందిన కంపెల్లి నగేశ్(40) ఏటూరునాగారం నుంచి మంగపేట మీదుగా ద్విచక్రవాహనంపై మల్లూరు వైపు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో గౌరారం వాగు బ్రిడ్జి వద్ద ఇసుక లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగేశ్ తలకు తీవ్ర గాయాలు కాగా ఏటూరునాగారం ఏరియా దవాఖానలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తరలిస్తున్న క్రమంలో నగేశ్ మార్గమధ్యలో మృతి చెందాడు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

కన్నాయిగూడెం, నవంబర్ 7 : మండలంలోని బుట్టాయిగూడెంలో ఇటీవల మృతి చెందిన కావిరి మల్లయ్య (70), కుమ్మరి లక్ష్మీ (60) కుటుంబాలను బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు కావిరి చిన్నికృష్ణ ఆధ్వర్యంలో నాయకులు గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఇరువురి కుటుంబాలకు 50కిలోల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు మావురి వెంకటయ్య, పోలయ్య, పెద్దోల్ల పోచయ్య, దుర్గారావు, రాజు, నర్సింగరావు, చిన్నమల్లయ్య, సత్యం, సమ్మయ్య, రాజబాబు, రమేశ్, సారయ్య, నాగమల్లయ్య, మాజీ సర్పంచ్ పద్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, KALVALA HARIKRISHNA REDDY S/o SADA SHIVA REDDY KALVALA R/o H.No. 4-86, Valbhapur, Veenavanka Mandal, Karimnagar Dist TG, Have Changed my name from KALVALA HARI KRISHNA To KALVALA HARIKRISHNA REDDY and Solemnly Declare.

WANTED HELPERS
jobs Apply Now!
★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18–30 సం||లు.
No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565